

మద్దూరులో బీఆర్ఎస్ నాయకులతో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



దుబ్బాక : తిమ్మాపూర్‌లో ఓటేసిన జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి



కొమురవెల్లి : కిష్టంపేటలో ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



దుబ్బాక టౌన్ : పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు బారులుతీరిన ఓటర్లు



మద్దూరులో స్థానిక నాయకులతో బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి



మిరుదొడ్డిలో ఓటు వేసేందుకు క్యూలో జనం

# ముగిసిన పోలింగ్

జనగామ నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 6 గంటలకు ఎన్నికల అధికారులు, సిబ్బంది ఆయా పార్టీల ఏజెంట్లతో మొదటగా మాక్ పోలింగ్ నిర్వహించారు. అనంతరం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. గ్రామాల్లో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముస్త్యాల, చేర్యాల పట్టణంలోని వివిధ బూత్‌ల్లో కొనసాగుతున్న పోలింగ్ తీరును పరిశీలించి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు. ఆయన వెంట టీఎస్ ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఉన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగాయి. నియోజకవర్గంలో మొత్తం 1,98,100 మంది ఓటర్లున్నారు. ఇందులో 1,01,081 మంది మహిళలు, 97,019 మంది పురుషులున్నారు. ఇందులో 82.75 శాతం పోలింగ్ జరిగిందని దుబ్బాక రిటర్నింగ్ అధికారి గరిమా అగర్వాల్ తెలిపారు. జిల్లాలోనే దుబ్బాక నియోజకవర్గంలో అత్యధికంగా పోలింగ్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు. బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి తమ స్వగ్రామామైన పోతారం గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయనతోపాటు ఆయన సతీమణి మంజులత, తనయుడు పృథ్వీకృష్ణారెడ్డి, కూతురు కీర్తిరెడ్డి, కోడలు వైష్ణవ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**- దుబ్బాక/జనగామ, నవంబర్ 30**



రాయపోల్ : ఓటు వేసేందుకు వీల్ చైర్‌లో వృద్ధురాలిని తీసుకెళ్తున్న దృశ్యం



చేర్యాల : పోతిరెడ్డిపల్లిలో వృద్ధురాలిని ఓటు వేసేందుకు తీసుకెళ్తున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతాలు



మిరుదొడ్డిలో ఓటు వేసేందుకు వీల్ చైర్‌లో తీసుకెళ్తున్న సిబ్బంది



చేర్యాల మండలం ఆకునూరులో క్యూలైన్‌లో ఓటర్లు



తొగుట : పోలింగ్ సరళిని పరిశీలించేందుకు వస్తున్న బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

# దుబ్బాక గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

## బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, నవంబర్ 30 : దుబ్బాక గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమైందని బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి దుబ్బాకలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ నన్ను రాజకీయంగా ఎదుర్కోలేక హత్యాయత్నానికి పాల్పడ్డారని తెలిపారు. చికిత్స పొందుతున్న సమయంలో తనకు వెన్నుదన్నుగా నిలిచిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. నన్ను హత్య చేసేందుకు కత్తితో దాడి చేస్తే నియోజకవర్గ ప్రజలు ప్రతిపక్షాలపై ఓటు పోటుతో దాడి చేశారన్నారు. జిల్లాలోనే అత్యధికంగా దుబ్బాకలో పోలింగ్ నమోదు కావడం సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.



మద్దూరు : నర్సాయపల్లిలో పోలింగ్ కేంద్రం వద్ద బారులుతీరిన ఓటర్లు



కొమురవెల్లిలో బారులుతీరిన ఓటర్లు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి